www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
విజయ దశమి శుభాకాంక్షలు


సిద్ధమైన హంస వాహనం

శనివారం | 12-10-2024 | పేజీలు: 12+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 178 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ట; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru


భువనేశ్వరి, మంత్రులు అనిత, సవితతో కలెక్టర్ సృజన మాటామంతీ

ధూమ్‌ధామ్‌గా.. శక్తి విజయోత్సవం

అబ్బురపరిచిన ప్రత్యేక ప్రదర్శన

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : 'శక్తి విజయోత్సవం' శుక్రవారం ధూమ్‌ధామ్‌గా జరిగింది. అధర్మంపై ధర్మం విజయాన్ని ప్రతిబింబించే దుర్గామాత అంశను తీసుకుని, మహిళల్లో అంతర్లీనంగా ఉన్న శక్తి, ధైర్యం, పట్టుదలతో విజయాన్ని ఎలా సాధించాలో తెలియజెప్పిన ఈ విజయోత్సవం ఆద్యంతం ఆధ్యాత్మికంగా సాగింది. పున్నమిఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, మహిళా మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. కృష్ణానది తీరం సెట్టింగ్, పడవలపై ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ తొమ్మిది అవతారాలు హైలైట్‌గా నిలిచాయి. హారతుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగానే మహా హారతి, శంఖనాదం కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు సాంస్కృతిక వేదికలపై రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. లేపాక్షి, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, పొందూరు ఖద్దరు.. ఇలా చెప్పుకొంటూ పోతే అనేక హస్తకళాఖండాల స్టాళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ నోరూరించాయి. ఈ రెండు రోజుల్లో బాణసంచా వెలుగులతో పాటు డ్రోన్స్ షో కూడా నిర్వహించనున్నారు.




దుర్గాఘాట్‌లో నవహారతులు




పండ్ల పల్లకీలో ఆది దంపతులు



శార్దూలవాహినీ శరణు

ఎరుపెక్కుతున్న ఇంద్రకీలాద్రి | భారీగా పెరిగిన భవానీల రాక

ఇంద్రకీలాద్రి అరుణశోభితమై అలరారుతోంది. భవానీ మాలధారుల రాకతో శరన్నవరాత్రి ఉత్సవాలు మరింత శోభాయమానమై వెలుగుతున్నాయి. వేడుకలు తుదిదశకు చేరుకోవడంతో భక్తుల రాక కూడా గణనీయంగా పెరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులు జై భవానీ.. భజనలతో అమ్మను దర్శించుకుని మాల విరమణ చేస్తున్నారు. శుక్రవారం, మహిషాసురమర్దినీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మను దర్శించి తరించారు.

- కిటకిటలాడుతున్న క్యూలైన్లు
- త్వరగానే పూర్తవుతున్న దర్శనం
- నేడు విజయదశమికి ప్రత్యేక ఏర్పాట్లు
- తెప్పోత్సవానికి జలవనరుల శాఖ అనుమతి నో
- దుర్గాఘాట్‌లో హంసపై పూజలు మాత్రమే..
- వర్షం కురిస్తే మహామండపానికే పరిమితం



నేటి అలంకారం
శ్రీరాజరాజేశ్వరీ దేవి



విజయవాడ/చిట్టినగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి దగ్గర పడుతుండటంతో ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. శుక్రవారం మహిషాసురమర్దినీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మను దర్శించి తరించారు. ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి జిల్లాల నుంచి భవానీలు భారీగా వస్తున్నారు. విజయదశమి రోజున శ్రీరాజరాజేశ్వరిగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఇక్కడే బస చేస్తున్నారు. దుర్గాష్టమి, పైగా శుక్రవారం.. భక్తుల తాకిడి ఎక్కువగానే ఉన్నా.. క్యూలన్నీ ఆగకుండా కదులుతుండటంతో దర్శనం త్వరగానే పూర్తయింది. వీఐపీ, రూ.500 దర్శనాల కంటే.. ఉచిత, రూ.300, రూ.100 లైన్లలోనే దర్శనం త్వరగా పూర్తవుతోందని భక్తులు చెబుతున్నారు. సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు, మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్యేలు రామాంజనేయులు, వంశీకృష్ణ యాదవ్, గంటా శ్రీనివాసరావు, వసంత కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, సినీనటుడు అశోక్‌కుమార్, హీరోయిన్ అనన్య నాగళ్ల శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. లడ్డూ అమ్మకాలు, వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.63లక్షల99వేల ఆదాయం దేవస్థానానికి సమకూరింది. టీటీడీ తరఫున అధికారులు, అర్చకులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. విజయకీలాద్రిపై చిన్నజీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరఫున అమ్మవారికి సారె సమర్పించారు. కాగా, విజయదశమి రోజు సాయంత్రం జరిగే ఆది దంపతుల తెప్పోత్సవానికి జలవనరుల శాఖ అనుమతి నిరాకరించింది. కృష్ణానదిలో ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండటం వల్ల దుర్గాఘాట్‌లో హంస హవానంపై పూజలకే పరిమితం చేశారు. వర్షం కురిస్తే మహామండపంలోనే పూజలు నిర్వహిస్తారు.

ఫుల్లుగా..

6

ఎన్టీఆర్ జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తగా, కృష్ణాజిల్లాలో తమ్ముళ్ల సిండికేట్ల దెబ్బకు దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యం దుకాణాలకు గడువు ముగిసేలోగా 5,785 దరఖాస్తులు రాగా, ఇది రాష్ట్రంలోనే అత్యధికం. కృష్ణాజిల్లాలో మాత్రం సిండికేట్ల ప్రభావంతో దరఖాస్తులకు గండిపడింది. 123 మద్యం దుకాణాలకు 2,850 దరఖాస్తులే అందాయి.

రెండు జిల్లాల్లో మద్యం దుకాణాలకు భారీ దరఖాస్తులు

- ఆ ఐదు నియోజకవర్గాల్లో మాత్రం సిండికేట్లు
- గుడివాడ, పామర్రు, పెడన, గన్నవరం, పెనమలూరుల్లో తగ్గిన దరఖాస్తులు

(విజయవాడ/మచిలీపట్నం-ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నియోజకవర్గమైన మచిలీపట్నంలో 8 మద్యం దుకాణాలుండగా, 296 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ సగటున ఒక్కో దుకాణానికి 37 దరఖాస్తులు వచ్చాయి. మండలి బుద్ధప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న అవనిగడ్డ నియోజకవర్గంలో 18 మద్యం దుకాణాలకు 558 దరఖాస్తులు వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి 31 దరఖాస్తులు వచ్చాయి. కృష్ణాజిల్లాలోని గుడివాడ, పామర్రు, పెడన, గన్నవరం, పెనమలూరుల్లో అధికార పార్టీ నాయకులు సిండికేట్‌గా మారి వారు చెప్పినవారే దరఖాస్తు చేసుకునేలా చూశారు.

గుడివాడలో తమ్ముళ్ల సిండికేట్

కృష్ణాజిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 23 దరఖాస్తులు వచ్చాయి. గుడివాడ, పామర్రు, గన్నవరం, పెడన, పెనమలూరుల్లో సగటు కన్నా తక్కువ రావడం గమనార్హం.

- పెడన మున్సిపాలిటీలో నాలుగు మద్యం దుకాణాలు ఉండగా, వీటికి 62 దరఖాస్తులు వచ్చాయి. మూడు దుకాణాలకు 15 చొప్పున, ఒక దుకాణానికి 17 దరఖాస్తులు వచ్చాయి. గూడూరు మండలం మినహా పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో దరఖాస్తులు ఆశించిన స్థాయిలో రాలేదు. ఇక్కడ భీమవరానికి చెందిన ఓ వ్యక్తి అధికార పార్టీ ఎమ్మెల్యే పేరుతో సిండికేట్ ఏర్పాటు చేసిన ఫలితంగానే దరఖాస్తుల సంఖ్య తగ్గిందని తమ్ముళ్లే చెబుతున్నారు.
- పామర్రు పరిధిలోని మొవ్వ మండలంలో 4 దుకాణాలు ఉండగా 19, 21, 18, 17 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. పామర్రులోని నాలుగు దుకాణాలకు 47 దరఖాస్తులు వచ్చాయి. రెండు దుకాణాలకు 10 చొప్పున, మరో రెండింటికి 12, 15 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. పెదపారుపూడి మండలంలోని రెండు దుకాణాలకు 19, 18 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ అధికార పార్టీ నేతలు సిండికేట్‌గా ఏర్పడటంతో ఇతరులకు అవకాశం లేకుండాపోయింది.
- గుడివాడ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడి కనుసన్నల్లో మొత్తం సిండికేట్ నడిచింది. నియోజకవర్గంలో మొత్తం 19 మద్యం దుకాణాలు ఉండగా, కేవలం 225 దరఖాస్తులే వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి కేవలం 12 దరఖాస్తులే వచ్చాయంటే సిండికేట్ ఎంతగా పనిచేసిందో అర్థమవుతుంది. గుడివాడ మున్సిపాలిటీలో 7 దుకాణాలు ఉండగా, కేవలం 66 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ ఏడు దుకాణాల్లో ఒక దుకాణానికి అత్యధికంగా 13 దరఖాస్తులు రాగా, మిగిలిన వాటిలో ఒకదానికి 11, మరో మూడింటికి 9 చొప్పున, మరో దానికి ఏడు, మరో దానికి 8 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. గుడివాడ మండలంలోని రెండు దుకాణాలదీ ఇదే పరిస్థితి.. చెరి 12 దరఖాస్తులు వచ్చాయి. గుడ్లవల్లేరు మండలంలోని ఆరు దుకాణాలకు 72 దరఖాస్తులు వచ్చాయి. నందివాడ మండలంలోని నాలుగు దుకాణాలకు 63 దరఖాస్తులు వచ్చాయి.
- గన్నవరం నియోజకవర్గంలో కొన్ని దుకాణాలకే సిండికేట్ పరిమితమైంది. గన్నవరం మండలంలోని 9 దుకాణాలకు 213 దరఖాస్తులు వచ్చాయి. బాపులపాడు మండలంలో 9 దుకాణాలకు 148 దరఖాస్తులు వచ్చాయి. ఉంగుటూరులో 5 దుకాణాలకు 72 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 23 దుకాణాలకు 443 దరఖాస్తులు వచ్చాయి. సగటున 20 చొప్పున దరఖాస్తులు రావడం గమనార్హం.
- పెనమలూరు నియోజకవర్గంలో 24 దుకాణాలకు 593 దరఖాస్తులు వచ్చాయి. సగటున 25 చొప్పున దరఖాస్తులు రావడం గమనార్హం. పెనమలూరు మండలంలో ఐదు దుకాణాలకు మూడింటికి 20 చొప్పున, మరో రెండింటికి 16 చొప్పున దరఖాస్తులు అందాయి.

రౌద్ర రూపిణిగా దుర్గమ్మ







దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్, అక్టోబరు 11 : దసరా మహోత్సవాల తొమ్మిదో రోజైన శుక్రవారం ఇంద్రకీలాద్రిపై మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చిన అమ్మవారిని డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తెలతో కలిసి ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం, ఆశీస్సులు అందజేశారు.

● కనకదుర్గమ్మను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, సినీనటుడు, నిర్మాత కె.అశోక్‌కుమార్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రం అన్నివిధాల పురోభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

● సినీనటి అనన్య నాగళ్ల శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకోసం మంచి ఏర్పాట్లు చేసిందని చంద్రబాబును కొనియాడారు. అనంతరం ఆమెకు శేషవస్త్రం, ఆశీస్సులు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

● జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కనకదుర్గమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి శేషవస్త్రం, ఆశీస్సులు, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇవి తొలి దసరా ఉత్సవాలని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా క్యూలలో కూడా చర్యలు తీసుకున్నారని చెప్పారు.



జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్ కుటుంబ సభ్యులు



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





డీజీపీ ద్వారకా తిరుమలరావు కుటుంబసభ్యులకు లడ్డూప్రసాదం, చిత్రపటం అందజేస్తున్న ఈవో.. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దంపతులు..

గురువారం నాటి ఆదాయం రూ.80.71 లక్షలు

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దసరా మహోత్సవాలు గురువారం నాటికి ఎనిమిది రోజులు ముగిశాయి. గురువారం దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రూ.500ల టిక్కెట్ల ద్వారా రూ.24,61,500లు, రూ.300ల టిక్కెట్‌ల ద్వారా రూ.5,58,300లు, రూ.100ల టిక్కెట్ల ద్వారా రూ.37,33,000లు ఆదాయం సమకూరింది. లడ్డూల విక్రయాల ద్వారా రూ.6,72,135, ఆరు లడ్డూల ప్యాకింగ్ ద్వారా రూ.35,22,700లు ఆదాయం వచ్చింది. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన రూ.3000 టికెట్ ద్వారా రూ.72వేలు, చండీహోమం రూ.4వేల టిక్కెట్ల ద్వారా రూ.44వేలు, శ్రీచక్ర నవావరణార్చన టిక్కెట్ రూ.3,000 ద్వారా రూ.3వేలు ఆదాయం వచ్చింది. పత్యేక ఖడ్గమాల టిక్కెట్ రూ.5,116 ద్వారా రూ.5,116లు, పబ్లికేషన్‌లు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.5,339లు ఆదాయం సమకూరింది. ఇతరత్రా ఆదాయం రూ.300లు, తలనీలాల సమర్పణ రూ.40 టిక్కెట్ ద్వారా రూ.3,51,760లు సమకూరింది. హుండీ డొనేషన్లు ద్వారా రూ.2వేలు రాగా, మొత్తంగా కనకదుర్గమ్మవారికి గురువారం నాటి ఆదాయం రూ.80,71,450లు సమకూరింది.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

● 12వ తేదీ వచ్చినా లబ్ధిదారులకు అందని రేషన్

ఉంగుటూరు, అక్టోబరు 11 : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెలా ఒకటవ తేదీనుంచి పేదలకు రేషన్ సరుకులు అందించాల్సిన డీలర్లు, అధికారులు రేషన్ పంపిణీపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నెలప్రారంభమై 12రోజులు గడుస్తున్నా రేషన్ బియ్యం అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి మండల కేంద్రమైన ఉంగుటూరులో నెలకొంది. స్థానిక రేషన్ షాప్ నెం.8కి డీలర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసరావు గత జులై నెలలో ఆకస్మికంగా మృతి చెందాడు, అప్పటినుంచి అతని భార్య అమరేశ్వరి రేషన్ డీలర్‌గా వ్యవహరిస్తూ కార్డుదారులకు సకాలంలో రేషన్ అందజేస్తోంది. శ్రీనివాసరావు మృతితో ఖాళీ అయిన డీలర్ పోస్టులో గ్రామానికి చెందిన జి.అనూష (డ్వాక్రాగ్రూపుద్వారా)ను నియమిస్తూ సెప్టెంబరు 2న ఆర్డీవో ఆర్డర్ ఇచ్చారు. కాగా ఆ నెలలో పీడీఎస్ సరుకులు పాతడీలర్ ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయగా, కొత్తగా నియమించిన డీలర్ అనూషతో వరద బాధితులకు రేషన్‌సరుకులు పంపిణీచేయించారు. ఎంఎల్ఎస్ పాయింట్‌ద్వారా అక్టోబరు నెల రేషన్‌సరుకులు మరలా పాతడీలర్‌కే సరఫరాచేయగా, ఈపోస్ యంత్రంలో మాత్రం కొత్తడీలర్ పేరు నమోదుచేయడంతో కొత్త,పాత డీలర్ల మధ్య సరుకులు పంపిణీలో వివాదం మొదలైంది. దీంతో లబ్ధిదారులకు రేషన్ పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. పాత డీలర్(అమరేశ్వరి)ను తొలగించి, కొత్త డీలర్‌ను నియమించే క్రమంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ గందరగోళం ఏర్పడిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలో పాతడీలర్ హై కోర్టుకు వెళ్లింది. ఈనెల 14వరకు రేషన్‌షాప్‌పై రెవెన్యూ అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోరాదని కోర్టు ఆర్డర్ ఇవ్వడంతో సరుకుల పంపిణీలో ఆలస్యం ఏర్పడింది. ప్రజల ఆందోళనతో రంగంలోకి దిగిన వీఆర్వో ఎస్.రామారావు శుక్రవారం రేషన్‌సరుకులు తనిఖీ చేయగా కొన్ని బస్తాల్లో తరుగుదల కనిపించింది. దీంతో సరుకులన్నిటినీ స్వాధీనం చేసుకుని షాప్‌కు తాళం వేశారు. రెవెన్యూ అధికారుల నిర్వాకం వల్ల దసరాకు పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందని పేదప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.



చుక్కల నంటిన పూల ధరలు

హనుమాన్‌జంక్షన్ : జిల్లాలో పూల ధరలు ఆకాశాన్నంటాయి. దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా పూల ధరలు చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం విజయదశమి కావడంతో ఆలయాలు, ఉత్సవ పందిళ్లలో అమ్మవారిని విశేషంగా పూలతో అలంకరిస్తారు. సాధారణంగా గులాబీలు కిలో రూ.100లు పలికేది. కాని దసరా సీజన్‌లో రూ.500లు పలుకుతున్నాయి. చామంతి రూ.60 నుంచి300కు పెరిగాయి. బంతి కూడా రూ.30 నుంచి రూ.100కి పెరిగాయి.



విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై గండిగుంట వద్ద అగాథం పూడ్చుతున్న కూలీలు

హైవేపై అగాథం పూడ్చివేత

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ఉయ్యూరు, అక్టోబరు 11 : విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై గండిగుంట ఫైఓవర్ వద్ద దత్తాశ్రమం సమీపాన అగాథం పూడ్చివేత పనులు శుక్రవారం ప్రారంభించారు. జాతీయ రహ దారికి- డ్రెయిన్‌కు మధ్య పూడ్చకుండా వదిలివేసిన గుంతల వల్ల ప్రమాదాల బారిన పడి వాహన చోదకులు గాయపడుతున్న వైనాన్ని పొంచి ఉన్న ఆగాధం శీర్షికన ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి పూడ్చివేత పనులు చేపట్టారు.

ఘనంగా బాలికల దినోత్సవం



ప్రపంచ బాలికల దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న వీరవల్లి పీహెచ్‌సీ సిబ్బంది

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 11 : ఆడపిల్లల సాధికారత, హక్కుల సాధన కోసం సమాజంలో లింగ అసమానతలను రూపుమాపడమే అంతర్జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యం అని డాక్టర్ కిరణ్మయి అన్నారు. వీరవల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటికాలంలో బాలికలకు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుంటూ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ మంగతాయారు, ఎంపీహెచ్ఓ మూర్తి, ఎంపీహెచ్ఎస్ ప్రదీప్‌సన్, శ్రీను, పండు, దీక్షిత, తదితర వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దార్శనికుడు రతన్‌టాటా

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 11 : దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు పరమావధిగా విపత్కర పరిస్థితుల్లో దేశానికి భారీ విరాళాలతో అండగా నిలచిన మానవత్వ విలువలతో కూడిన దార్శనికుడు రతన్‌టాటా అని రాష్ట్ర రైతు సమాఖ్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. వేలేరులో శుక్రవారం గ్రామస్తుల తో కలిసి రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో పాతూరి కొండలరావు, టీడీపీ అధ్యక్షుడు కాజ సురేష్, కార్యదర్శి అంగడాల సీతారామయ్య, దోనవల్లి వంశీ, బుర్రె బసవరాజు, అవిర్నేని ప్రసాద్, గోళ్ల శివ నాగమల్లేశ్వరరావు, లక్ష్మణరావు, కలాంభాషా, షేక్‌బాజీ, చోరగుడి చిట్టియ్య తదితరులు పాల్గొన్నారు.



రతన్‌టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర రైతు సమాఖ్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, టీడీపీ అధ్యక్షుడు సురేష్

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

HOUSE FOR SALE

» 40,000/- అద్దె కలిగిన చ.గ 89.47రు 9 పోర్షన్‌లు, 9 సర్వీసులు గల పడమర ఉత్తరం కార్నర్ 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. కొత్తపేట, 1-టౌన్, VJA. Cont: 98481 13815, 98857 40131
AJB -194302

OLD AGE HOME

» శబరి ఓల్డ్ ఏజ్ హోమ్ : వృద్ధులను, బెడ్ పేషంట్‌లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణముతో కూడిన వృద్ధాశ్రమం. సంప్ర. 99669 38969, 90304 76868
AJB-194303

★ శ్రీనివాసం ఓల్డ్ ఏజ్ హోమ్, పెనమలూరు గ్రామ పంచాయతి దగ్గర, ఇంటి వాతావరణంలో వృద్ధులు, పక్షవాతమ్, మంచాన వున్న వారికోసం అన్ని సేవలు: 9542242219 / 9515964594
AJH-002702

FLAT FOR SALE

» 2 & 3 BHK DELUXE FLATS, గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. అయ్యప్పనగర్, కానూరు, పోరంకి, తాడిగడపలలో 34 Lakhs onwards. M.P. Developers సంప్ర. 89856 50007.
AJB - 88

» పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, 2 BHK, 3 BHK ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం, గృహ ప్రవేశానికి సిద్ధం. సంప్ర. 76740 82458
AJB - 279

» విజయవాడ, LIC కాలనీ, వాటర్ ట్యాంక్ రోడ్డు, 3BHK 2,600 sft, 3వ ఫ్లోర్, East face, 2 Car Parkings, Fully Furnished తో అమ్మకం. సెల్: 98850 09848
AJB-194993

★ గృహప్రవేశంకు సిద్ధముగా విజయవాడ, పెనమలూరులో, MRO ఆఫీస్ వద్ద New DLX 2BHK (1346 S.ft) ఫ్లాట్స్ - Bank Loan సౌకర్యాలతో 43 లక్షలు : 9701483087
AJH-002550

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కీమీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ. 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర.78934 21245
AJB -92

స్థలం అమ్మకం

» కంకిపాడు బస్టాండ్‌కు దగ్గరగా సకల సౌకర్యాలతో 80 ఎ. గేటెడ్ కమ్యూనిటీ నందు 54X37' కొలతలు గల 222 చ.గ. N-W కార్నర్ స్థలం అమ్మకు సెల్: 93948 70425
AJB -194025

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194076

⇒ Spot Admissions: BA Rs.5000, BCom 6000, BSc CSc/Elec 7000, MCom / MA English just Rs. 12,000, PLNM Degree College, Opp. ANU, Cont : 9177408565
AJG-203193

TO-LET

» VJA బందరు రోడ్డు, టిక్కిల్‌రోడ్డు మేనర్ ఫుడ్ ప్లాజా ఎదురు రోడ్డులో 2వ ఫ్లోర్‌లో 1500 SFT, PLUG & PLAY ఆఫీసులకు A/c, ఫర్నిచర్‌తో సహా అద్దెకు కలదు. Cell: 98484 67899
AJB -194108

» Boys, Hostel, Hospitals, Clinics office - space, G+2 buildings, 20 Single rooms with attached bathrooms near gannavaram busstand, anjaneya swamy temple street. D.No. 8-181, Cell : 93929 53039
AJB -194077

WANTED

» లేడి టెలికాలర్స్ ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు కావలెను. Qlf.10th / Inter, కంప్యూటర్ Knowledge తప్పనిసరి. జీతం 10-12 వేలు + ఇన్సెంటివ్స్. ✆ 99124 21589, 99669 88544
AJB -276

» విరూపాక్ష హస్తకళల షాపులో పనిచేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. ఐలాపురం హోటల్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ ✆ 94409 90985
AJB -284

» ప్రముఖ సంస్థ నందు కారు నడుపుటకు అనుభవం ఉన్న పర్సనల్ కార్ డ్రైవర్ మరియు అకౌంటెంట్స్ కావలెను. సంప్రదించండి. ✆ 98854 09260
AJB -286

» కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (M) & లేడీ క్లర్క్స్ కావలెను. Qlf. 10th, ప్రియాంక ఫైనాన్స్, కోదండ రామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ. ✆ 98488 39877
AJB -280

⇒ విజయవాడ నుండి వెలువడే ఉషా సాహితీ పత్రికలో పని చేయడానికి ఫోటోషాప్ వచ్చిన డీటీపీ ఆపరేటర్స్ మరియు యాడ్ రీప్రజెంటేటివ్స్ వెంటనే కావలెను. ఫోన్ : 9849241286, 6301441591.
AJG-203199

PROPERTY TO RENT

★ OPPOSITE TO STELLA COLLEGE, 3BHK 5 number bus road, VJA, Behind Metropolitan Hotel, 96529 75679 / 92913 24756

AJH-0872

అమ్మకము

⇒ NH-16 సమీపంలో కేర్ డెంటల్ కాలేజ్ వెనుక, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో (LP No. 7/15) అభివృద్ధి పరచి, ప్రతిపాదిత ORR ను అనుకొను 5,780 చ.గ. వెంచర్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 99597 77928, 89783 69494.
AJG-203197

COACHING

» శ్రీసాయి సూర్య కోచింగ్ సెంటర్స్, భవానీపురం డైరెక్ట్ 10th, Inter, Degree మరియు P.G. ల అడ్మిషన్ & గైడెన్స్ కొరకు సంప్రదించండి. ✆ 99596 21060
AJB -94111

LEASE

★ Detergent Powder Manufacturing Plant is available for lease with fully equipped with auto pouch packing of 100 grams to 1 kg. capacity of the plant 20 mt /day. Basic raw materials available near by the location. Cont.: 8712298444
AJV_204567

★ విజయవాడ, గాంధీ నగర్‌లో ఐలాపురం హోటల్ ప్రక్కన సాంబమూర్తి రోడ్డులో, నూతన భవనం G+3 బిల్డింగ్ అద్దెకు కలదు. ఫ్లోర్‌కి 7,000 Sq.feet. : 9246497060
AJH-002701

రియల్ ఎస్టేట్

⇒ దసరా శుభాకాంక్షలతో... గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్డ్ ఫ్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. Ph: 9848986831
AJG-207

⇒ అమరావతి రోడ్డు తాడికొండ, అడ్డరోడ్డు దగ్గర పొన్నెకల్లు ఊరి ప్రక్కనే 40 Acra CRDA ఫ్లాట్స్. సంప్రదించండి: Ravi. Cont: 9059440723.
AJG-203195

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	254
చికెన్ స్కిన్‌లెస్	264

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

శరవేగంగా అభివృద్ధి

గుడివాడ : కూటమి ప్రభుత్వంలో గుడివాడ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గుడివాడలో ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిశారు.

50 మంది మహిళలు బీజేపీలో చేరిక

గుడివాడ : జిల్లా వ్యాప్తంగా బీజేపీని బలోపేతం చేయడానికి ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, గుడివాడలో మహిళలు అధిక సంఖ్యలో పార్టీలో చేరడం శుభసూచకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. బీజేపీ కార్యాలయంలో బోనం గోపిక నేతృత్వంలో 19వ వార్డుకు చెందిన 50 మంది మహిళలు శుక్రవారం బీజేపీలో చేరారు.

ప్రకటన

నా క్లయింట్, NTR జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానాయక్ నగర్ వాస్తవ్యులు శ్రీ పిన్నంశెట్టి శివరామ్ గారి భార్య శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..
క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కొత్తూరు లక్ష్మీనారాయణ గారి కుమారుడు కొత్తూరు వెంకట చంద్రమోహన్ గారు మరియు శ్రీ ముప్పల వెంకట రామ సుబ్బారావు గారి భార్య ముప్పల వెంకట విజయలక్ష్మీ గార్లు, శ్రీ ఇట్లా అప్పల నరసయ్య గారి కుమారుడు ఇట్లా సూర్యనారాయణ గారి నుండి రిజిష్టరు దస్తావేజు నెం. 1557/2008 ద్వారా క్రయం పొంది విజిటియమ్ ఉడా వారి వలన ప్రొసీడింగ్స్ నెం. R.C.C. 2/7136/2008 R.L.P. No. 26 / 2009 గా లేఅవుట్ అప్రూవల్ కాబడినట్టి ప్లాట్ నెం.3 ఆస్తిని వారి స్వాధీన హక్కుభుక్తములలో కలిగివున్నారు అని తెలియపరచినారు. కావున నా క్లయింట్, శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందుటకై విక్రయ ఖరారు పొందియున్నారు. కావున నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొంది రిజిష్టరు చేయించుకొనుటకు ఎవరికి అయిన ఎటువంటి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, తనఖాలు గాని మరియేఇతర అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు Regd. Post with Ack. Due ద్వారా వారి క్లయిమ్‌లు గాని మరియేఇతర అభ్యంతరములను గాని తెలియజేయగలరు. లేనియెడల ఆపై వచ్చు అభ్యంతరములు గాని, క్లయిమ్‌లు గాని నా క్లయింట్‌ని బైండ్ చేయజాలవు అని యావన్మందికి తెలియజేయటమైనది.
షెడ్యూలు : లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతము యన్‌టిఆర్ జిల్లా నున్న సబ్ రిజిష్టర్ వారి యిలాకా విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, నున్న గ్రామ ఆర్.యస్.నెం. 785/1రు VGTM UDA వారి R.L.P. No. 26/2009 దాఖలా ప్లాట్ నెం. 3 దాఖలా చ. 511 గజములు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలముకు హద్దులు : **తూర్పు :** కొరప్రోలు సంజీవరెడ్డి గారి ఆస్తి అ.89.0లు, **దక్షిణం :** లాన్వన్ ట్రిప్స్ వారి ఆస్తి ప్రహరీ గోడ హద్దు అ.51.9.లు, **పడమర :** సాన శ్రీనివాసరావు గారి ఆస్తి, అ.89.0లు, **ఉత్తరం :** అ.40.00 అ వెడల్పు గల రోడ్డు అ.51.9లు.

KOLLIPARA KUMAR, Advocate
Beside Hotel ilapuram Smart, Ramarao Street, Gandhinagar, VJA-3. Cell : 94409 88010

జయ జయ హే మహిషాసురమర్దిని..

● వాడవాడలా మహిషాసురమర్దినిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు కనకదుర్గమ్మ అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున్న పూజలు నిర్వహించారు.



ప్రసాదంపాడు, అక్టోబరు 11 : విజయవాడ రూరల్ మండలం రామవర ప్పాడులోనివెంకమ్మ పేరంటాలమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో 9వ రోజు అమ్మవారు మహిషాసుర మ ర్దినిగాగా భక్తులకు దర్శనిమిచ్చారు.

ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రత్యేక పూజలు

పెనమలూరు : కానూరులో జరుగుతున్న దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, దోనేపూడి రవికిరణ్, సుంకర సాయి, కోసూరి రమేష్, ఇమాం తదితరులు పాల్గొన్నారు.



కానూరు దేవీ నవరాత్రుల వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, అనుమోలు

సువాసి నీలచే సామూహిక లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చనలు జరిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. దావాజీగూడెం రామాలయంలో అర్చకులు రామాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

కంకిపాడు శివాలయంలో..



కంకిపాడు : కంకిపాడు గంగానమ్మ దేవాలయంలో అమ్మవారికి శివాలయం దసరా నవ రాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ దివి రోహిణి, వైస్ చైర్మన్ పులి శ్రీనివాసరావులు శుక్రవారం సారె సమర్పించారు. కంకిపాడు శివాలయంలో అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు గొట్టిపాటి శివరామకృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉయ్యూరు, కాటూరులో..



ఉయ్యూరు : ఉయ్యూరు, కాటూరులో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్దనిగా జగదాంబ భక్తులకు దర్శనమిచ్చారు. కాటూరులో కొలుసు పోతురాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో మహిషాసురమర్దనిగా అలంకరించగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొని పూజలు చేశారు. ఉయ్యూరు సోమేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన చేశారు.

తిరుపతమ్మతల్లి ఆలయంలో..



గన్నవరం : పాత గన్నవరంలోని తిరుపతమ్మ తల్లి ఆలయంలో జరు గుతున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసు రమర్దినీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. జాస్తి ఫణి శేఖర్, శ్రీవాణిలతో పాటు పలువురు దంపతులు అమ్మవారికి పూజలు చేశారు.

ధనలక్ష్మిగా రాజ్యలక్ష్మి దర్శనం..



హనుమాన్‌జంక్షన్ : స్థానిక లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాజ్యలక్ష్మి అమ్మవారిని శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మిగా అలంకరించి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. విజయవాడ రోడ్డులోని వెంకటదు ర్గాలక్ష్మి ఇంజనీరింగ్ వర్క్‌షాపు నిర్వాహకులు చెన్నుబోయిన ఆంజనేయులు, నాగమణి దంపతులు అమ్మవారికి పుష్పాలంకరణ, ప్రసాదం అందజేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు చక్రావ ధానుల సీతారామాచార్యులు నిర్వహించారు. ట్రస్టీలు కాకాని వెంకటేశ్వర రావు, తవ్వా పూర్ణచంద్రరావు, ఆలయ ఈవో వై.శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.

లంకపల్లి ఆలయంలో..



ఉంగుటూరు : దసరా పండుగను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. తొమ్మిదవ రోజైన శుక్రవారం మహర్నవమి పర్వదినం సందర్భంగా అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లంకపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, ఆత్కూరు కనకదుర్గ ఆలయం, లలితా పరమేశ్వరి ఆలయాల్లో విశేషపూజలు నిర్వహించారు.

పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యం



బోనస్ అందజేస్తున్న పాలకేంద్రం అధ్యక్షులు గొంది నరేంద్ర

గన్నవరం, అక్టోబరు 11 : పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యంగా విజయ మిల్క్ యూనియన్ పని చేస్తుందని పాలకేంద్రం అధ్యక్షులు గొంది నరేంద్ర అన్నారు. మండలంలోని పాల ఉత్పత్తుదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో శుక్రవారం రూ.4.70లక్షల బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొంది నరేంద్ర మాట్లాడుతూ. పశుపోషణపై ఆసక్తిని పెంచేందుకు విజయమిల్క్‌యూనియన్ ఎంతో కృషి చేస్తుందన్నారు. పాడి రైతులకు ఉచిత పశు వైద్యంతో పాటు పలు పథకాలను అమలు చేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. క్లస్టర్ మేనేజర్ కె. వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ షేక్ యాసీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



రాష్ట్ర స్థాయి యోగా చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న వారిని సత్కరిస్తున్న కుటుంబరాజు

ఉయ్యూరు, అక్టోబరు 11 : యోగా భ్యాసన ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవిం చవచ్చని శివాలయం మాజీ చైర్మన్ చిందా వీర వెంకట కుటుం బరాజు అన్నారు. రాష్ట్రస్థా యి యోగాసన పోటీల్లో పాల్గొన్న సాత్విక్ యోగా సంస్థ సభ్యులను కుటుంబ రాజు ఆధ్వర్యంలో శుక్రవా రం ఘనంగా సత్కరించారు.యోగాసన భారత్ ఆధ్వర్యంలో ఇటీవల కర్నూలులో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు సాత్విక్ యోగాకు చెందిన కె.రమేశ్, పి.శివ, కాళిదాస్, జె.సుస్మిత, జి. నళిని హాజరు కాగా వీరిని కుటుం బరాజు ఉచిత రీతిన సత్కరించి భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని పేరు గడించాలని ఆకాంక్షించారు.

రౌద్ర రూపిణిగా దుర్గమ్మ









గురువారం నాటి ఆదాయం
రూ.80.71 లక్షలు

వన్‌టౌన్ : దసరా మహోత్సవాలు గురువారం నాటికి ఎనిమిది రోజులు ముగిశాయి. రూ.500ల టిక్కెట్ల ద్వారా రూ.24,61,500లు, రూ.300ల టిక్కెట్‌ల ద్వారా రూ.5,58,300, రూ.100ల టిక్కెట్ల ద్వారా రూ.37,33,000లు ఆదాయం సమకూరింది. లడ్డూ విక్రయాల ద్వారా రూ.6,72,135, ఆరు లడ్డూల ప్యాకింగ్ ద్వారా రూ.35,22,700 ఆదాయం వచ్చింది. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన రూ.3000 టికెట్ ద్వారా రూ.72వేలు, చండీహోమం రూ.4వేల టిక్కెట్ల ద్వారా రూ.44వేలు, శ్రీచక్ర నవావరణార్చన టిక్కెట్ రూ.3,000 ద్వారా రూ.3వేలు ఆదాయం వచ్చింది. పత్యేక ఖడ్గమాల టిక్కెట్ రూ.5,116 ద్వారా రూ.5,116లు, పబ్లికేషన్‌లు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.5,339లు ఆదాయం సమకూరింది. ఇతరత్రా ఆదాయం రూ.300లు, తలనీలాల సమర్పణ రూ.40 టిక్కెట్ ద్వారా రూ.3,51,760లు సమకూరింది. హుండీ డోనేషన్లు ద్వారా రూ.2వేలు రాగా, మొత్తంగా కనకదుర్గమ్మవారికి గురువారం నాటి ఆదాయం రూ.80,71,450లు సమకూరింది.



డీజీపీ ద్వారకా తిరుమలరావుకు లడ్డూప్రసాదం, చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు



ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దంపతులు..

వన్‌టౌన్ : దసరా మహోత్సవాల తొమ్మిదో రోజైన శుక్రవారం ఇంద్రకీలాద్రిపై మహిషాసురమర్దనిగా దర్శనమిచ్చిన అమ్మవారిని డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తెలతో కలిసి ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం, ఆశీస్సులు అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

● కనకదుర్గమ్మను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, సినీనటుడు, నిర్మాత కె.అశోక్‌కుమార్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రం అన్నివిధాల పురోభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

● సినీనటి అనన్య నాగళ్ల శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకోసం మంచి ఏర్పాట్లు చేసిందని చంద్రబాబును కొనియాడారు. అనంతరం ఆమెకు శేషవస్త్రం, ఆశీస్సులు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

● జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కనకదుర్గమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి శేషవస్త్రం, ఆశీస్సులు, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇవి తొలి దసరా ఉత్సవాలని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా క్యూలలో కూడా చర్యలు తీసుకున్నారని చెప్పారు.



జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్ కుటుంబసభ్యులు



దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న టీటీడీ అధికారులు

దుర్గమ్మకు టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి పై దసరా మహోత్సవాల సందర్భంగా టీటీడీ నుంచి అమ్మవారికి శుక్రవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. సహాయ కార్యనిర్వాహణాధికారి బి. దొరస్వామి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. వీరికి దేవస్థానంలో ఈ.ఓ కె.ఎస్. రామారావు, ఏఈఓ రత్నరాజు, ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస శాస్త్రి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం, ఆశీస్సులు అందజేశారు.



ఏఆర్ గ్రౌండ్స్‌లో ఆయుధ పూజ నిర్వహిస్తున్న సీపీ దంపతులు

ఏఆర్ గ్రౌండ్స్‌లో ఆయుధపూజ

విజయవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఎంజీ రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఏఆర్ గ్రౌండ్స్‌లో శుక్రవారం పోలీసులు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు దంపతులు పాల్గొన్నారు. ఇక్కడ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఆయుధగారంలో ఆయుధాలను అమ్మవారి చిత్రపటం వద్ద ఉంచి పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీపీ ఉదయరాణి, ఏడీసీపీలు ప్రసాద్, కృష్ణంరాజు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదతరులు పాల్గొన్నారు.

బాలికలు విద్యావంతులైతేనే దేశాభివృద్ధి

మచిలీపట్టణం టౌన్, అక్టోబరు 11 : బాలికలు విద్యావంతులైతేనే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సువర్ణ మాట్లాడుతూ, బాలికలు అన్ని రంగాల్లోను రాణించాలన్నారు. ప్రభు త్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. సమస్యలు ఎదురైతే పెద్దల సాయం తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదన్నారు. పురుషలతో మహిళలకు సమాన హక్కులున్నాయన్నారు.



బాలికలకు బహుమతులందజేస్తున్న పీడీ సువర్ణ

జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఝాన్సీబాయి, అంగన్‌వాడి కేంద్రాల సీడీపీవోలు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. బాలికల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలంటూ చిన్నాపురం ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రాంబాబు, భారతి పాల్గొన్నారు.



చిన్నాపురంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ

పల్లె పండుగ విజయవంతం చేయండి



మచిలీపట్నం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించే పల్లె పండుగను విజయవంతం చేయాలని బందరు ఎంపీడీవో సీహెచ్. వెంకటేష్ పిలుపునిచ్చారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు జరిగే పల్లె పండుగ గ్రామ సభల్లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొంటారన్నారు. గ్రామ పంచాయతీలతో సంబంధం ఉన్న వివిధ శాఖల అధికారులు పల్లె పండుగ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. పల్లె పండగ షెడ్యూల్‌ను ఆయన విడుదల చేశారు. ఆరు రోజుల పాటు వివిధ గ్రామాల్లో రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.

మహిళలు బీజేపీలో చేరిక

గుడివాడ : గుడివాడలో మహిళలు అధిక సంఖ్యలో పార్టీలో చేరడం శుభసూచకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. బీజేపీ కార్యాలయంలో బోనం గోపిక నేతృత్వంలో 19వ వార్డుకు చెందిన 50 మంది మహిళలు శుక్రవారం బీజేపీలో చేరారు. వారికి గుత్తికొండ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు అంగడాల సతీష్, సూరే గాంధీ, సురేంద్రబాబు, శివాజీ, జనార్దన్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

మోపిదేవి : ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన పెదప్రోలు పంచాయతీ శివారులో జరిగింది. బాపట్ల జిల్లా నిజాంపట్నానికి చెందిన చెన్ను నాగమల్లేశ్వరరావు మోటార్ బైక్‌పై వస్తుండగా, ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం పెదప్రోలు శివారు కొక్కిలిగడ్డ అడ్డరోడ్డుకు సమీపంలో ఢీకొన్నాయి. చెన్ను నాగమల్లేశ్వరరావు తలకు బలమైన గాయాలయ్యాయి. మరో ద్విచక్ర వాహనంపై ఉన్న దంపతులు గాయపడ్డారు. బాధితులను 108 అంబులెన్స్‌లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గంజాయి స్వాధీనం

పెదపారుపూడి, అక్టోబరు 11 : పెదపారుపూడికి సమీపంలో విజయవాడ రోడ్డులో మోకా ఫణీంద్రను అరెస్టు చేసి రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పామర్రు సీఐ శుభాకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. పెదపారుపూడి స్టేషన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. నిందితుడిని పాత్రికేయులకు చూపించారు. గంజాయి స్వాధీనం చేసుకుని బైక్‌ను సీజ్ చేసి ఫణీంద్రను గుడివాడ కోర్టులో హాజరుపర్చామన్నారు. ఇటీవల గంజాయి కేసులో 15 మందిని అరెస్టు చేసిన పోలీసులు మోకా ఫణీంద్రను శుక్రవారం అరెస్టు చేసినట్లు వివరించారు.



గుడివాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

కూటమి ప్రభుత్వంలో శరవేగంగా గుడివాడ అభివృద్ధి

● ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

గుడివాడ : కూటమి ప్రభుత్వంలో గుడివాడ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, దానికి కావలసిన సహాయ సహకారాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ అందిస్తారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గుడివాడలో ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధికి అంచనాలు రూపొందించాలి

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశం

గుడివాడ : త్వరలో నిధులు విడుదలవుతాయని, గుడివాడ అభివృద్ధికి అంచనాలను రూపొందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజావేదికలో పురపాలక సంఘం అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పెద్ద సమస్యలుగా మారుతున్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

టిడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి 221 బ్లాక్‌ల నివాసితులతో యూనియన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శ

మోపిదేవి : అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకొని మోపిదేవిలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు కోసూరు రామాంజనేయులును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. టీడీపీ సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, బళ్లా సీతారామ ప్రసాద్, సిహెచ్.పుల్లారావు, కోసూరు నవీన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బంటుమిల్లి : వరదలు, భారీ వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం అధ్యక్షుడు మలిశెట్టి శివరామప్రసాద్ డిమాండ్ చేశారు. బంటుమిల్లి గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంటుమిల్లి ప్రధాన కాల్వకు దాళ్వా వరి సాగుకు అనుమతి ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 21, 22 తేదీలలో విజయవాడలో వ్యవసాయ రంగ సమస్యలపై సదస్సులు జరుగుతాయని, రైతులందరూ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వరదలలోనూ, ఇటీవల చనిపోయిన నాయకులకు సంతాపం ప్రకటించారు. గౌరిశెట్టి నాగేశ్వరరావు, అజయ్‌ఘోష్, సుజ్ఞానం జనార్దన్, వీరబాబు, బాబూరావు, గౌరిశెట్టి నారాయణరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



మద్యం షాపునకు అనుమతి ఇవ్వొద్దని కోరుతున్న స్థానికులు

నివాసాల మధ్య మద్యం షాపునకు అనుమతి ఇవ్వొద్దు

ఘంటసాల : నివాస గృహాల మధ్య మద్యం షాపు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని ఘంటసాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఘంటసాల గ్రామానికి చెందిన రావులపల్లి సతీష్, రావులపల్లి దేవి, జగ్గారపు నాగేశ్వరరావు, అక్బర్ బాషా, నందం నరసింహారావు, జగ్గారపు సీతమ్మ తదితరులు విలేకరుల వద్ద తమ గోడును వివరించారు. సత్రం సెంటర్ సమీపంలోని మల్లంపల్లి రోడ్డులో ఉన్న మద్యం షాపు వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. మందుబాబుల ఆగడాలతో ఈ ప్రాంతంలో రాకపోకలు సాగించలేకపోతున్నామన్నారు. మద్యం మత్తులో మహిళలను అడ్డగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రశ్నిస్తే అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాందీషాపుల చుట్టూ బెల్టుషాపులు ఉండటంతో మందుబాబుల ఆగడాలకు అంతులేకుండాపోయిందన్నారు. ఇదే విషయాన్ని ఎక్సైజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదన్నారు. నివాసాల మధ్య ఉన్న మద్యం షాపులను ఊరి చివరి ఏర్పాటు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టికి ఉంచుకుని అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

ఎస్సీ వర్గీకరణ, క్రీమిలేయర్‌ను అడ్డుకుంటాం

● పంతగాని రమేష్

ఘంటసాల : ఎస్సీ వర్గీకరణ, క్రీమిలేయర్‌లను అడ్డుకుంటామని ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పంతగాని రమేష్ స్పష్టం చేశారు. దేవరకోట, ఘంటసాల గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను పరిరక్షించుకుంటామని పిలుపునిచ్చారు. 1935 నుంచి ఉన్న రిజర్వేషన్స్ ఎత్తివేసే కుట్రను మాలమహానాడు ప్రజా పోరాటాల ద్వారా అడ్డుకుంటామని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరారు. వర్గీకరణపై ఇ.వి. చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెను రాజ్యాంగ పరిరక్షణకు, రిజర్వేషన్ల వర్గీకరణకు, క్రీమిలేయర్‌కు వ్యతిరేకంగా కదిలించే దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. డిసెంబరు 22న చలో విజయవాడను లక్షలాది మందితో నిర్వహిస్తామని తెలిపారు. దేవరకోటలో డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి, పి.వి.రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా మాల ఉద్యోగుల సంఘ నాయకులు సిహెచ్.ప్రసాద్, ఎస్.రాకేష్, మండల నాయకులు మద్దాల నాగార్జున, శ్రీనివాస్, కొప్పుల అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	254
చికెన్ స్కిన్‌లెస్	264
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.525	

కలెక్టర్, ప్రజాప్రతినిధుల దసరా శుభాకాంక్షలు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 11 : విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ తమ తమ రంగాల్లో విజయాలు సాధించాలని మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సోడిశెట్టి బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు. కనకదుర్గమ్మతల్లి ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆకాంక్షించారు.



బందరు దత్తాశ్రమంలో.. | కొంకేపూడిలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్.. | యండకుదురులో దుర్గమ్మను దర్శించుకుంటున్న వెంకట్రామ్ | బంటుమిల్లి సీతారామస్వామి ఆలయంలో.. | కూచిపూడిలో మహిషాసురమర్దినిగా..

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 11 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మచిలీపట్నంలోని ప్రధాన దేవాలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. రామలింగేశ్వర స్వామి, నాగేశ్వర స్వామి, మల్లేశ్వర స్వామి, దత్తరామేశ్వరంలో మహిషాసురమర్దినిగా అలంకరించి పూజలు జరిపారు. **పెడన రూరల్ :** కొంకేపూడి కాగిత వెంకట్రావు కాలనీలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధనలో పాల్గొన్నారు. చెన్నూరు, కూడూరు, గౌడపాలెం, పెనుమల్లి, ఉప్పల కలవగుంట, బల్లిపర్రు, నందమూరులో అమ్మవారికి విశేష పూజలు జరిపారు. పెడన పైడమ్మ మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చింది. పైడేశ్వరరావు, లక్ష్మీభవాని దంపతులు పూజలు జరిపారు. వాసవీ కన్యకా పరమేశ్వరి, శ్యామలాంబ ఆలయంలో విశేష పూజలు జరిగాయి. **గూడూరు :** కోకనారాయణపాలెంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. **గుడివాడ /గుడివాడ రూరల్ :** భీమేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవారు వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చారు. ఈవో కె.వి గోపాలరావు పర్యవేక్షించారు. గౌరీశంకరస్వామి దేవస్థానంలో చండీ హోమం నిర్వహించారు. ఈవో నటరాజన్ షణ్ముగం పర్యవేక్షించారు. నాగదుర్గదేవి, చిన్న ఎరుకపాడు అష్టలక్ష్మీ మహిషాసురమర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. కన్యకాపసరమేశ్వరీ దేవస్థానంలో కాళికదేవిగా, విజయదుర్గమ్మ మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చారు. మోటూరు, దొండపాడు, చౌటపల్లి తదితర గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. **బంటుమిల్లి :** బంటుమిల్లి సీతారామస్వామి ఆలయంలో అమ్మవారు గజలక్ష్మీగా, పెదతుమ్మిడి పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో, పాశ్చాపురం సువర్చలాంజనేయస్వామి ఆలయంలో మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. బంటుమిల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం లలితాసహస్ర నామ పారాయణం చేసింది. **పామర్రు :** శివాలయం పార్వతీదేవి, అంకమ్మతల్లి మహిషాసురమర్దనీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు ప్రత్యేక పూజలు జరిపారు. **పెదపారుపూడి :** వానపాముల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాల సంద్భంగా 200 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు చిదంబరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **అవనిగడ్డ :** గీతామందిరంలో రాజ్యలక్ష్మి దేవి సువర్ణ పుష్పాలతో దర్శనమిచ్చారు. కుంకుమార్చనలు, సహస్ర సువర్ణ పుష్పాల అర్చన జరిపారు. దీవి నరసింహమూర్తి, బాలకృష్ణమాచార్యులు, ఆదిత్య తీర్థ ప్రసాద వితరణ చేశారు. ధర్మకర్త శ్రీమరిబాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు. లంకమ్మ మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. **అవనిగడ్డ రూరల్ :** పులిగడ్డ పల్లెపాలెంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. **మోపిదేవి :** పెదకళ్లేపల్లి, మోపిదేవి, పెదప్రోలు, కొక్కిలిగడ్డ గ్రామాల్లో అమ్మవారు మహిషాసురమర్దినిగా పూజలందుకున్నారు. పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి, మోపిదేవి సకలేశ్వరస్వామి ఆలయాల్లో కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. **నాగాయలంక :** దుర్గా గణపేశ్వరి మహిషాసుర మర్దినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు)- అరుణ దంపతులు, కార్యనిర్వహణాధికారి సిహెచ్.సుధాకరరావు, సిబ్బంది పర్యవేక్షించారు. **ఘంటసాల :** యండకుదురు గ్రామంలో మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకున్నారు.. ఆలయ కమిటీ పెద్దలు ఆయనను సత్కరించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నందూరి రాజేంద్రకుమార్‌ను ఆయన పరామర్శించారు. యండకుదురు ఎంపీటీసీ సభ్యుడు సిద్ధినేని కుమార్ రాజా, సర్పంచ్ ముళ్లపూడి పట్టాభి రామారావు, ఉపసర్పంచ్ సిద్ధినేని శివ నాగరాజు, నాయకులు యక్కటి రజనీకాంత్, సిద్ధినేని తేజ, కళ్లేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** గంగానమ్మ మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. **చల్లపల్లి :** కన్యకా పరమేశ్వరీ, అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి, లక్ష్మీపురంలోని దుర్గా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి, నాంచారమ్మ, నడకుదురు పృథ్వీశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. రామానగరంలో మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీటీసీ సభ్యుడు మాలెంపాటి శ్రీనివాసరావు, గురుభవానీ శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీను, నార్నె సత్యనారాయణ, మట్టా రమేష్, నాంచారయ్యలు వెంకట్రామ్‌ను సత్కరించారు. నడకుదురు అంకమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన జరిగింది. టీడీపీ ప్రముఖులు నాదెళ్ల వెంకట నరసయ్య అన్నసమారాధన ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు రాజులపాటి అంకమ్మ, మోర్ల శివ, మాతంగి వేణు, కొర్రపాటి వెంకటేశ్వరరావు, జంపాన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అన్నసమారాధన కార్యక్రమానికి మురాల మన్మథరావు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. **కూచిపూడి :** చినముత్తేవి అన్నపూర్ణా సమేత సోమేశ్వర స్వామి, కూచిపూడి బాలాత్రిపుర సుందరిదేవి, మొవ్వ భీమేశ్వరస్వామి ఆలయాలతోపాటు పెదపూడి, అయ్యంకి నిడుమోలు, కాజ, కోసూరు, మొవ్వ, పెదసనగల్లు, భట్లపెనుమర్రు దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.



అన్నసమారాధన చేస్తున్న పిన్నమనేని బాబ్జీ

ఫ్రూట్ మార్కెట్ యూత్ అన్న సమారాధన

గుడివాడ : గుడివాడ ఫ్రూట్స్ మార్కెట్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథిగా అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ విచ్చేసి అన్నసమారాధనను ప్రారంభించారు. తొలుత బాబ్జీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు గోకరకొండ బలరాం, టీడీపీ నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, పంచకర్ల మహేష్, జనసేన నాయకులు సందు పవన్‌కుమార్, కిషోర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.